## గిరిజన గురుకులాల్లో పార్ట్‌టైం ఉపాధ్యాయల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**మెదక్ అర్బన్, జూన్28 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పూర్తి తాత్కాలిక పద్ధతిన పార్ట్ టైం ఉపాధ్యాయుల సేవలను 2023-24 విద్యా సంవత్సరానికి వినియోగించుటకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 నుండి జూలై 5వ తేదీ వరకు దరఖాస్తులను మెదక్ పట్టణంలోని మినీ గురుకులంలో ప్రాంతీయ సమన్వయకర్త కార్యాలయంలో పనిదినాలలో సమర్పించాలని సూచించారు. బాలికల పాఠశాలల్లో మహిళలు మాత్రమే అర్హులని వివరించారు. పీజీ, బీఈడీతో పాటు టెట్ అర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. బాలికల జూనియర్ కళాశాల విభాగానికి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జువాలనీ, సివిక్స్, ఎకనామిక్స్, తెలుగు, ఆంగ్లం, గణితం, పాఠశాల విభాగానికి తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, సాంఘిక శాస్త్రం, పీఈటీ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాలుర జూనియర్ కళాశాల విభాగానికి తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జువాలజీ పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. పీజీ,బీఈడీ సెకండ్ డివిజన్‌లో ఉత్తీర్ణులవ్వాలన్నారు. ఎంపిక పారదర్శకంగా డెమో, మెరిట్ ఆధారంగా పూర్తి చేస్తామని తెలిపారు.




## చదువు ఇష్టం లేక
## పురుగుల మందు తాగి విద్యార్థి మృతి

అక్కన్నపేట, జూన్28,ప్రభాతవార్త

చదవడం ఇష్టంలేక..ఇష్టంలేదని ఇంట్లో చెప్పలేక ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో ఈనెల20న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విద్యార్థి బుధవారం రోజున మృతి చెందాడు. వివరాల్లోకి వెల్తే మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గెంటె ప్రశాంత్ హన్మకొండలోని శ్రీ చైతన్య కళాశాలలో చదువుతుండేవాడని,తనకు చదవడం ఇష్టం లేదని తల్లితండ్రులకు చెప్తే ఏమంటారో అనే భయంతో తమ వ్యవసాయ క్షేత్రం వద్ద పురుగుల మందుతాగి తన బావ బొల్లు సురేష్ కు ఫోన్‌లో తెలిపారని విషయం తెలుసుకున్న సురేష్ తమ కుటుంబ సభ్యులతో వచ్చి ప్రశాంత్‌ను ముల్కనూర్‌లోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెల్లి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కి తీసుకెల్లగా చికిత్స పొందుతూ బుదవారం మరణించినట్లు తన తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు.



బ్యాంక్ వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు

## ధాన్యం డబ్బుల కోసం బ్యాంకుల వద్ద రైతుల పడిగాపులు

**వెల్దుర్తి, జూన్28 ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించగా డబ్బులు బ్యాంకుల్లో వారి ఖాతాల్లో జమయ్యాయి. దీంతో మండల కేంద్రమైన వెల్దుర్తిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద రైతులు డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్నారు. బ్యాంక్‌లో డబ్బులు సరిగ్గా ఇవ్వక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు 10 వేల చొప్పునే ఇస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం అమ్మిన డబ్బులతో అప్పులు కట్టుకోవడానికి, తమ అవసరాలకు వాడుకోవడానికి తమ డబ్బులను తాము తీసుకోవాలంటే ముప్పు తిప్పలు పడుతున్నామన్నారు. బ్యాంక్‌ల వద్ద రద్దీ నెలకొనడంతో బ్యాంక్ అధికారులు రోజుకు 10 వేల చొప్పన ఇస్తుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నామన్నారు. బ్యాంక్ వద్ద లైన్‌లో నిల్చునే ఓపిక లేక రైతులు తమ చెప్పులను లైన్‌లో పెట్టడం పరిస్థితికి అద్దం పడుతుంది. బ్యాంక్ అధికారులు స్పందించి రైతులకు ధాన్యం డబ్బులు త్వరగా ఇప్పించాలని కోరుతున్నారు.

## జిల్లా ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ముస్లిం సోదరులకు ఈద్ ఉల్ అధా(బక్రీద్) పర్వదినం సందర్భంగా రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. తాగ్యం, సహనం, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ..ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. పండుగ సోదర భావం, ఐక్యతకు అదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లాహ్ అశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి


కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న తూంకుంట నర్సా రెడ్డి

**వర్గల్, జూన్ 28 (ప్రభాతవార్త):** కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న సత్య సూర్య కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి డిమాండ్ చేశారు. వేతన ఒప్పందం ప్రకారం వేతనాలు పెంచాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సత్య సూర్య పరిశ్రమ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం రెండవ రోజుకు చేరుకోగా సమ్మెకు నర్సా రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. పరిశ్రమలో యాజమాన్యం కార్మికులను అసభ్య మాటలతో వేధింపులకు గురిచేయడం, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిఆల్ల అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, పరిశ్రమ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, రవి, రాజ్, అశోక్, సద్దాం, సుధాకర్, నరేష్, రాజు, జయమ్మ, ఉర్మిళ, వసంత, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ, ముత్యాలు, విజయ పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్ విధులకు రాకపోవడంతో...
## బీరువా తాళం పగులగొట్టి రికార్డులు స్వాధీనం

**జగదేవ్‌పూర్, జూన్ 28 (ప్రభాతవార్త):** మండలకేంద్రమైన జగదేవ్‌పూర్ మేజర్ గ్రామపంచాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.పరశురాం గత 40 రోజుల నుండి విధులకు రాకపోవడంతో బుధవారం గ్రామపంచాయతీలోని బీరువా తాళం పగులగొట్టి అందులోని రికార్డులను ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పరశురాంకు అనేకసార్లు విధులకు హాజరుకావాలని చరవాణి ద్వారా సమాచారం అందించినప్పటికీ, నోటీసులు పంపినప్పటికీ విధులకు హాజరుకాలేదని తెలిపారు. గతకొన్ని రోజులుగా కార్యాలయంలో పలు రకాల రికార్డుల నమోదుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. దీంతో బుధవారం ఆర్ఐ నాగరాజు, ఈఓ హరిప్రసాద్, కారోబార్ బాలయ్య, వార్డు సభ్యులు బంగ్ల శ్రీనివాస్‌రెడ్డి, మచ్చ గణేష్ ఆధ్వర్యంలో బీరువా తాళం తొలగించి అందులో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బిల్ కలెక్టర్ పరశురాం నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు.


రికార్డులను స్వాధీనం చేసుకుంటున్నఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ

## రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్


సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

**తొగుట, జూన్ 28, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తూ చరిత్రలో నిలిచిపోయారని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మఅన్నారు. మండల కేంద్రంలోని తొగుటలో బుధవారం సిఎం కెసిఆర్ చిత్ర పటానికి బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి కోసం 11వ విడత రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. గతంలో పంట పెట్టుబడుల కోసం రైతులు ఇబ్బందులు పడేవారని నేడు రైతు బంధు పథకం ద్వారా ఎంతో భరోసా కలుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ అదేశాల మేరకు అప్పటి నీటి పారుదులశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడంతో సాగునీటి గోస తీరిందన్నారు. బియ్యం కోసం ఇతర రాష్ట్రాల వారు ఎదురు చూసే పరిస్థితి వచ్చిందన్నారు. రైతు బీమా పథకంతో రైతులకు అండగా నిలువడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న రైతు బంధు పథకం దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘతన సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమరయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, మండల సర్పంచ్‌ల, ఎంపిటిసిలు బొడ్డు నరిసింహులు , ప్రేమల చంద్రారెడ్డి, సిరినేని గోవర్ధన్‌రెడ్డి, యాదగిరి, చిలువేరి రాంరెడ్డి, సుతారి లలిత రమేష్, వెల్పుల స్వామి,మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులు పాశికంటి వికాస్, లింగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు అబీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రజలకు దగ్గరయ్యేందుకు సోషల్ మీడియాను వినియోగించుకోవాలి

### అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గర అయ్యే అవకాశం ఉన్నందున సోషల్ మీడియాను బాగా వినియోగించుకోవాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ సూచించారు. సీపీ శ్వేత అదేశాల మేరకు బుధవారం సీపీ కార్యాలయంలో సోషల్ మీడియా ఫేస్ బుక్, ట్విట్టర్‌పై టెక్ టీమ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసే పనిని ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో పోస్టు చేయాలన్నారు. గ్రామాల యువకులను అందులో ట్యాగ్ చేయాలన్నారు. ప్రస్తుతం టెక్నాలజీతో ముందుకు వెళ్లడం జరుగుతుందని బ్లూకాల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది ప్రతి రోజు గ్రామాలలో పట్టణాలలో సందర్శించినప్పుడు ప్రజలకు, యువకులకు ఫేస్‌బుక్, ట్విట్టర్ ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో హ్యాండిల్ చేయడం జరుగుతుందని అవ గాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియా సామాజిక మధ్యమాలలో ఏదైనా పోస్టు చేసేటప్పుడు బాగా విశ్లేషించి పోస్టు చేయాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా ఫాలోవర్స్‌ను పెంచుకోవాలన్నారు. నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని విధి నిర్వహణలో ముందుకు వెళ్లాలని సామాజిక మాధ్యమాల ద్వారా మనం చేసే పనిని ప్రజలకు షేర్ చేయడం ద్వారా పోలీసు వ్యవస్థ యొక్క ఇమేజ్ పెరుగుతుందన్నారు. ప్రజల కోసం చేసే ప్రతి పనిని నేరుగా ప్రజలకు తెలపడం సాధ్యం కానందున సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల కు తెలియపరచడం చాలా ముఖ్యమని తెలిపారు. సోషల్ మీడియా ప్రాముఖ్యత, ఉపయోగించే విధానం ఎస్‌బి సీఐ రఘుపతిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో ఏసీపీదేవరెడ్డి, గజ్వేల్ ట్రాఫిక్ సీఐ తిరుపతి, టెక్ టీమ్ సిబ్బంది, జిల్లా సోషల్ మీడియా కో-అర్డినేటర్లు అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహేందర్

## గ్రూప్-4 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు ఆదేశాలు

**మెదక్ అర్బన్, జూన్28 ప్రభాతవార్త:** జూలై 1న జరిగే గ్రూప్-4 పరీక్షలు జిల్లాలో సజావుగా నిర్వహించుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్‌లతో కలిసి సమీక్షించిన కలెక్టర్ జిల్లాకు కేటాయించిన 11,257 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుటకు జిల్లా వ్యాప్తంగా 30 కేంద్రాలను ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. పరీక్షలు జూలై 1న శనివారం రెండు సెషన్స్‌లో జరుగుతాయని, మొదటి సెషన్ ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5,00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఉదయం 8.00 గంటల నుండి 9.45 గంటల వరకు అనుమతిస్తామని, మధ్యాహ్నం సెషన్‌లో 2.15 వరకు మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. అభ్యర్థులు చెప్పులతో మాత్రమే పరీక్ష హాలుకు రావాలని, షూస్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్, వాచ్, బెల్ట్ తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెస్‌కు అనుమతి లేదని, పరీక్షా కేంద్రం గేటు బయటే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి పంపాలన్నారు. అభ్యర్థులు తమ వెంట డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్, సరైన ఫోటో గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్‌పై హాల్ టికెట్ నెంబర్, బుక్‌లెట్ నెంబర్ బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో రాసేలా ఇన్విజిలేటర్లు చూడాలని, పరీక్షా హాలులో ఆబ్సెంట్ అయిన విద్యార్థుల సీట్లలో కేవలం ప్రశ్నపత్రం మాత్రమే ఉంచాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, లయజన్ అధికారులు సమన్వయం చేసుకొని పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల దగ్గర త్రాగునీరు, ఇతర వసతులు కల్పించాలని, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, డీఎస్పీలు, లయజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

## నిరుద్యోగులను మోసం చేసిన సిఎం కెసిఆర్

### జూలై 5న గజ్వేల్ నుండి యూత్ సందేశ్ యాత్ర
### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శివసేనరెడ్డి

**గజ్వేల్, జూన్ 28 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి ఉద్యోగావకాశాలు దొరకక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జూలై 5వ తేదీ నుండి యూత్ సందేశ్ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే బస్సు యాత్రను గజ్వేల్ నుండే ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన గజ్వేల్ కేంద్రంగా బస్సు యాత్రను ప్రారంభించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. రాష్ట్రంలో రైతులను, నిరుద్యోగులను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో మూడున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవడంతో పాటు దళితబంధు, బిసి లోన్ అంటూ మరోసారి మభ్యపెడుతున్నారన్నారు. 2018 మేనిఫెస్టోలో బిఆర్ఎస్ పొందుపర్చిన నిరుద్యోగ భృతి రూ.3,016 ఎక్కడ పోయిందని విమర్శించారు. డిగ్రీ, ఇంటర్ పాసైన విద్యార్థులకు సిఎం కెసిఆర్ ఒక్కొక్కరికి రూ.లక్షా 60వేలు బాకి ఉన్నారని, ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వస్తే ప్రతి ఒక్క నిరుద్యోగి నిలదీయాలన్నారు. రాష్ట్రం వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదిరిచూసిన యువతకు నిరాశే మిగిలిందని, అప్పులు చేసి హాస్టల్‌లో ఉండి నోటిఫికేషన్లు వస్తాయని ఎదిరిచూసి తీరా ఉద్యోగ నోటిఫికేషన్ రాకపోవడంతో ఎంతోమంది నిరుద్యోగ యువత ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. గజ్వేల్ నుండి చేపట్టబోయే బస్సు యాత్రకు యువత పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు నేత నాగరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మైనార్టీ నాయకులు వాహెద్‌ఖాన్, క్యాసారం బాబా, జాకీర్, కృపానందం, టిల్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయి : జడ్పీ చైర్‌పర్సన్

**చిన్నకోడూరు, జూన్ 28, ప్రభాతవార్త :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటామని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని కస్తూరిపల్లి, ఇబ్రహీంనగర్, ఒగులాపూర్, సికిండ్లాపూర్ గ్రామాలలో బుధవారం మహిళలకు రుతు ప్రేమపై నిర్వహించిన అవగాహన సదస్సులో అమె పాల్గొని మా ట్లాడారు. మహిళల అరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పర్యా వరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో మహిళలకు రుతు ప్రేమ కప్పులు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు అరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. కార్య క్రమాలలో సీపీ శ్వేత, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, డాక్టర్ శాంతి, సర్పంచ్‌లు పద్మ గోవిందగిరి స్వామి యాదవ్, సుభాష్‌గౌడ్, ఐలయ్య, జయవర్దన్‌రెడ్డి, ఎపిఎం మహిపాల్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి, ఎంపిటిసిలు జ్యోతిచంద్రం, పద్మ మల్లేశంగౌడ్, బాలయ్య, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనుల గురించి సర్పంచిని అడిగి తెలుసుకుంటున్న పంచాయితీరాజ్ డిప్యూటీ కమీషనర్ రామారావు

## అభివృద్ధి పనులను పరిశీలించిన పంచాయితీరాజ్ డిప్యూటీ కమిషనర్

**కొల్చారం, జూన్28 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో బుధవారం పంచాయితీరాజ్ డిప్యూటీ కమీషనర్ రామారావు, జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబాలు పర్యటించారు. ఈ సందర్భంగాలో గ్రామంలో తిరుగుతూ సీసీ రోడ్లు, మురికి కాలువలు, పలు అభివృద్ధి పనులను పరిశీలిం చారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలని సర్పంచి కరెంట్ ఉమా రాజాగౌడ్‌కు సూచించారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. సర్పంచి ఉమా రాజాగౌడ్, ఏపీవో మహిపాల్‌రెడ్డి, మండల పంచాయితీ అధికారి కృష్ణవేణి, పంచాయితీ కార్యదర్శి అంజయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు రాజా గౌడ్, పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### కొంగోడ్ గ్రామంలో...

**కొల్చారం, జూన్28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలో బుధవారం పంచాయితీరాజ్ డిప్యూటీ కమీషనర్ రామారావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, సెగ్రిగేషన్ షెడ్, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్, ఎంపీవో కృష్ణవేణి, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఏపీఎం సుశీల్య, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ అండ్ సెర్చ్

### తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి


మాట్లాడుతున్న తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి

**చిన్నశంకరంపేట,జూన్ 28, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామని తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి రుద్రారం గ్రామంలో కట్టడి-ముట్టడిలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సరైన పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సరైన పత్రాలను సమర్పించి వాటిని తీసుకెళ్లాలన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు భద్రతా భావం కల్పించడానికి ఈ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తు న్నామని, మహిళలు ఆపద సమయంలో 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పలు రకాల వదంతులను నమ్మ వద్దన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను చెల్లించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని, సైబర్ నేరాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమల నుండి వ్యర్థాలు స్థానికంగా ఉన్న చెరువులో కలుస్తు న్నాయని, గతంలో చెరువులో రసాయన సంచులను గుర్తు తెలియని పరిశ్రమ వారు వేశారని, ఈ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని సర్పంచి లక్ష్మణ్, గ్రామస్తులు డీఎస్పీ దృష్టికి తిసుకెళ్లారు. చుట్టూ ఉన్న పరిశ్రమల యజమా నులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం ఏర్పడేలా చర్యలను తిసుకుంటామని డీఎస్పీ సర్పంచికి, గ్రామస్తులకు హమినిచ్చారు. ఎస్ఐలు సుభాష్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, నర్సిం హులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


సీజ్ చేసిన వాహనాలు

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రభుత్వం పెద్దపీట

**చిన్నకోడూరు, జూన్ 28, ప్రభాతవార్త :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని సికింద్లాపూర్‌లో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతుల ఖాతాలలో రైతుబంధు పథకం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయవర్ధన్‌రెడ్డి,పద్మ గోవిందగిరిస్వామి యాదవ్, ఎంపిటిసి బాలయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న జడ్పీ చైర్మన్ రోజాశర్మ


నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

## టిఎన్‌జివో దుబ్బాక యూనిట్ అధ్యక్షుడిగా రఘురామకృష్ణ

**దుబ్బాక, జూన్28, ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ దుబ్బాక సర్వసభ సమావేశం ఎంపిడిఓ సమావేశ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. సమావేశానికి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం టిఎన్‌జిఓ దుబ్బాక స్థాయి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు అశ్వక్ అహ్మద్‌ని నియమించారు. ఎన్నికల్లో దుబ్బాక యూనిట్ అధ్యక్షుడిగా రఘురామకృష్ణ, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, సహాయ అధ్యక్షులుగా పరమేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దుబ్బాక నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ భవిష్యత్‌లో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందు వరుసలో ఉంచి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దడంలో కృషి చేద్దామన్నారు. టిఎన్‌జిఓ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అధ్యక్షుడి ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టి.ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా రత్నాకర్

**సిద్దిపేట రూరల్, జూన్ 28, ప్రభాతవార్త :** హైదారాబాద్ చింతల్ బస్తీ లోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కార్యవర్గ సభ్యుడిగా అయిత రత్నాకర్ నియామక పత్రాన్ని అ ందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన, రావడానికి సహకరించిన ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, కార్యదర్శి గంప శ్రీనివాస్, అర్యవైశ్య మహాసభ సభ్యులకు రత్నాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి మహాసభ సభ్యత్వాన్ని పెంపొందించుటకు వైశ్యుల ఐక్యతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా రత్నాకర్ తెలిపారు.

## అంతర్గత ఒప్పందాలతో బిజెపి, బిఆర్ఎస్ పనిచేస్తున్నాయి

**-టిపిసిసి సభ్యుడు మామిళ్ల ఆంజనేయులు**

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 28 ప్రభాతవార్త:** బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు అంతర్గత ఒప్పందాలతో పనిచేస్తున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో స్వయంగా ప్రధాన మంత్రి మోడీ బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడమంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటును కాంగ్రెస్‌కు రాకుండా రెండు పార్టీలు చీకటి ఒప్పందాలతో కొనసాగుతున్నాయన్నారు. దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా 14 పార్టీలు ఏకమైనప్పటికీ, బీఆర్ఎస్‌పార్టీ దాంట్లో పాల్గొనకపోవడం, బీజేపీ జాతీయ నాయకులు ఢిల్లీలో బీజేపీ నాయకులైన ఈటెల రాజేందర్‌కు, రాజగోపాల్‌రెడ్డిలకు అపాయిట్మెంట్ ఇవ్వకుండా కేటీఆర్‌కు అపాయిట్మెంట్ ఇవ్వడం వెనుక వీరి చకటి ఒప్పందాన్ని చూడొచ్చన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకరికి ఒకరు వ్యతిరేకంగా మాట్లాడుకుని వ్యతిరేక ఓటును కాంగ్రెస్‌కు రాకుండా జాగ్రత్త పడుతున్నాయని, తెలంగాణ ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్‌లకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం చేసి రెండు పార్టీల చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలన్నారు. రెండు పార్టీలకు సరైన గుణపాఠం నేర్పడానికి కర్ణాటక తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వైపే తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత రైతులు

**కొల్చారం, జూన్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుతం గ్రామంలో 121, 134 సర్వేనెంబర్లలో దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను బాలమల సిద్ధిరాములు, పోచయ్య అనే అన్నదమ్ములు ఇద్దరు కొన్నామని సాగు చేస్తున్నారని.. మా భూమిని మాకు ఇప్పించాలని దళిత రైతులు బుధవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిని అమ్మినా, కొన్నా నేరమని అతెలిసిన కూడా ఇష్టానుసారంగా భూమిని సాగు చేస్తున్నామని, వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని, తగిన న్యాయం చేయాలని బాధిత దళిత రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు భూమేష్, ప్రవీణ్, ప్రకాష్, దివాకర్, ప్రశాంత్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక


మాట్లాడుతున్న సాయిబాబ

**చిన్నశంకరంపేట, జూన్ 28, ప్రభాతవార్త:** పట్టణంలో బుధవారం ముదిరాజ్ మహసభ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిబాబ అధ్యక్షతన మండల కార్యవర్గాన్ని ఎనుకున్నారు. మండల అధ్యక్షుడిగా జాల శ్యాం, ఉపాధ్యక్షులుగా స్వామి,రాజు, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కార్యదర్శిగా కుంట రాజు, సహయ కార్యదర్శిగా రాములు,ప్రధాన సలహదారునిగా శివకుమార్ కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన..

**వెల్దుర్తి, జూన్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో చేగుంట పోలీసులు బుధవారం ప్రజలు, ఆటో డ్రైవర్లకు సైబర్‌నేరాలపై అవ గాహన కల్పించారు. మాసాయిపేట రోడ్డుపై ప్రజలు, ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఓటీపీ, పిన్ నెంబర్లు, ఖాతా నెంబర్లు అడిగినప్పుడు ఎవరికీ సమాచారం ఇవ్వవదన్నారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతండటంవల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## భూనిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది

**-డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, ఎఎంసి చైర్మన్ జహంగీర్**

**ములుగు, జూన్ 28 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ సాగర్ నిర్మాణం కోసం భూములను కోల్పోయిన మామిడ్యాల, బహిలంపూర్, తానేదార్ పల్లి, తండా గ్రామాల రైతులు, ప్రజల త్యాగం వెలకట్టలేనిదని, వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగాఉంటుందని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్‌లు పేర్కొన్నారు. తునికిబొల్లారం సమీపంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో భూనిర్వాసితులకు కేటాయించిన ఇళ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను సుమారు 350 మంది లబ్ధిదారులకు బుధవారం తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసి హరిబాబుతో కలిసి ములుగు రైతు వేదికలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజన్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.


భూనిర్వాసితులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

### చేసిన పనులకే బిల్లులు దిక్కు లేవు..

# కొత్త పనులు చేసేదేలా ?

## మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం

**అల్లాదుర్గం, జూన్28 ప్రభాతవార్త:** గతంలో చేసిన పనులకు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బిల్లులు రాక తాము నానా ఇబ్బందులు పడుతుంటే మళ్లీ కొత్త పనులు చేయాలని అధికారులు ఆదేశించడం హాస్యాస్పదంగా ఉందని బుధవారం ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అల్లాదుర్గం మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆరోపించారు. ప్రతి నెలా గ్రామాలలో సరఫరా అయ్యే రేషన్ బియ్యాన్ని సరైన సమయానికి పంపించకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. అధికారులు ఇకనైనా చర్యలు తీసుకొని సరైన సమయానికి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని స్పంచులు కోరారు. కొన్ని గ్రామాల్లో నాణ్యత లేని బియ్యం పంపిణీ చేయడం వల్ల, బియ్యాన్ని ప్రజలు తీసుకోవడానికి ఇష్టపడటం లేదని అల్లాదుర్గం నడిమి తండా సర్పంచి రంజిత్ అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటుపై సర్పంచులను బాధ్యులను చేస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని జారీ చేయడంతో ముప్పారం, అల్లాదుర్గం నడిమి తండాలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచులు తమన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాలలో ఎక్కడ చూసి విద్యుత్ సమస్యలు తీవ్రరూపం దాల్చిందని, సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ముప్పారం, మాందాపూర్, చిల్వర్ మూడు గ్రామాలకు ఒకే ఫీడర్ ఛానల్ ఉండటంతో చిన్నపాటి గాలిదుమారానికి విద్యుత్ నిలిపివేయడం ఏంటని సర్పంచులు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించే దిశగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని 16 గ్రామ పంచాయితీల సర్పంచులకు గాను 6 మంది సర్పంచులు, 9 మంది ఎంపీటీసీలకు 6 మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశంలో గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు హాజరు కావాల్సిన ప్రజాప్రతినిధులే సమావేశాలకు హాజరుకాకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతుల వద్ద క్వింటాల్‌కు 7 కిలోల వరకు కోతలు విధించారని సమావేశంలో సంబంధిత అధికారులను ప్రశ్నించగా మేము కోతలు విధించలేదని సమాధానం చెప్పారు. మరి ఎవరు దోపిడీ చేస్తున్నారని సంబంధిత అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్‌మిల్లుల యజమానులు, సంబధిత శాఖల అధికారులు కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకర్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, ఎంపీటీసీలు దశరథ్, జయప్రద, ఆయా గ్రామాల సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆవాలతో చిత్రించిన విష్ణు భగవాన్ చిత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఆవాలతో చిత్రించిన విష్ణు భగవాన్ చిత్రం అద్భుతం : ఏసిపి

**గజ్వేల్, జూన్ 28 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామరాజు తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఆవాలతో చిత్రించిన విష్ణు భగవాన్ చిత్రం చాలా అద్భుతంగా ఉందని గజ్వేల్ ఏసిపి మదత రమేష్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రగతి పాఠశాలలో బుధవారం విష్ణు భగవాన్ చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ హిందువులు పవిత్రంగా జరుపుకునే పండుగలలో తొలి ఏకాదశి పండుగ ఒకటి అని అన్నారు. రామకోటి రామరాజు ఎన్నో చిత్రాలను వివిధ రకాలుగా చిత్రించి తద్వారా సమాజానికి ఒక సందేశాన్ని ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా రామరాజును ఏసిపి రమేష్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ అంబదాస్, ప్రిన్సిపాల్ రహమత్, పిటి లక్ష్మణ్, కొక్కొండ శ్రీనివాస్, వేములవాడ కనకచారి పాల్గొన్నారు.

## రైతుల దీక్షకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి మద్దతు


మాట్లాడుతున్న శివసేనరెడ్డి

**వర్గల్, జూన్ 28 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం అవుసులోనిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూనిర్వాసితుల దీక్షకు బుధవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొని మాట్లాడారు. భూనిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి రూ.10 లక్షల చొప్పున చెల్లిస్తూ కోటి రూపాయలకు ఎకరంచొప్పున పెట్టుబడిదారులకు విక్రయిస్తుందన్నారు. అలాగే భూనిర్వాసితుల కోసం సిద్ధం చేసిన ప్లాట్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. రైతులకు పరిహారం ఇప్పించేంత వరకు వారి పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుర్రాల యాదయ్య, నర్సింలు, గోవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, నాయకులు కిషన్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాంరాం.. కాంగ్రెస్‌లో చేరిక

**బెజ్జంకి, జూన్ 28, ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీనేనని అ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేటకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం ప్రారంభం అయిందని మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో సిఎం కెసిఆర్ చేత గానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, పులికృష్ణ, చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానిస్తున్న కాంగ్రెస్ నేతలు


మాట్లాడుతున్న నర్సా రెడ్డి

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

**డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**

**కొండపాక, జూన్ 28, ప్రభాతవార్త:** పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షురాలు అంక్షరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అశాభవం వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టానికి ఫలితం దక్కుతుందన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. కార్యకర్తలు లేనిది పార్టీలు లీడర్లు ఉండరని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ ద్రోహి ప్రతాప్‌రెడ్డి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎఎంసి చైర్మన్, ఎంపిపి

**చేర్యాల, జూన్ 28, ప్రభాతవార్త :** టి.ఉద్యమాన్ని అంధ్ర పాలకుల కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన ఉద్యమ ద్రోహి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అని వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ సుంకరి మల్లేశం, ఎంపిపి పుల్లంపల్లి కరుణాకర్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అడపిల్లని అడ్డం పెట్టుకుని కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నాడని ప్రతి కుటుంబంలో సమస్యలు ఉంటాయని కానీ ఇంత నీచంగా దిగజారి రాజకీయాలు చేయడం అయనకే సాధ్యమవుతుందన్నారు. టి.ఉద్యమాన్ని అంధ్ర పాలకుల కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన ఉద్యమ ద్రోహి అయిన ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రతాప్‌రెడ్డి తన పద్దతి మార్చుకోవాలని లేనియెడల నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వమన్నారు. పూటకో పార్టీ మార్చే ప్రతాప్‌రెడ్డి అసలు ఏ పార్టీ నుంచి పోటీచేస్తాడో ముందు ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతాప్‌రెడ్డికి దిమ్మతిరిగే షాక్ ఇస్తారని మూడో సారి ముచ్చటగా ఎమ్మెల్యేగా యాదగిరిరెడ్డి హ్యాట్రిక్ సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు బుట్టి అగమల్లు, జిల్లా రాజేశం, బుచ్చి రాములు, సత్యనారాయణ, భీమరాజు, ఉమామహేశ్వర్, మెరుగు కృష్ణ, సదానందం, బిఆర్ఎస్ యూత్ నాయకులు అకుల రాజేష్, తాంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు స్వాధీనం

**బెజ్జంకి, జూన్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను నిల్వ చేశారన్న సమాచారం మేరకు ఎస్ఐ ప్రవీణ్‌రాజు, ఆర్ఐ రాజయ్యతోకలిసి తనిఖీచేసి మూడు ఇసుక డంపులను బుధవారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి బదిలీచేశారు. ఎస్ఐ ప్రవీణ్‌రాజు మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసిన నిల్వ చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను తెలియజేయాలన్నారు.


ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకుంటున్న ఎస్ఐ, అర్ఐ

# ఈటలపై కక్షసాధింపునకు పాల్పడడం హేయం

## బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, జూన్ 28 ప్రభాతవార్త:** ఉద్యమకారులను ఎదుర్కొనే సత్తా బీఆర్ఎస్ పార్టీకి లేదని, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై ప్రశ్నిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం హేయనీయమని పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసామ్య బద్ధంగా ఈటెల రాజేందర్‌ను ఎదర్కొనే సత్తా లేక ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తన అనుచరులతో 20 కోట్ల రూపాయలు ఖరుచ చేసి అయినా ఈటెల రాజేందర్‌ను చంపేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన సతీమని ఈటెల జమున చేసిన వ్యాఖ్యలను కోణం విఠల్ సమర్థించారు. కేంద్ర ప్రభుత్వం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు వై కేటగిరి భద్రతను కల్పించడాన్ని కూడా స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారుడైన రాజేందర్‌ను ఎదుర్కొలేక కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఈటెల రాజేందర్‌పై ఉసికొల్పడం సిఎం కేసీఆర్‌లోని అసహనానికి నిదర్శనం అన్నారు. ఇటీవలే కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లను కించపరుస్తూ జర్నలిస్టులను బెదిరించి న్నప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై ప్రభుత్వ నిబద్ధత అర్థమవుతుందన్నారు. రాబోయే రాజుల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్‌కుమార్, సాయిలు, కృష్ణ, దమ్ము సాయిలు, విలాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోణం విఠల్


సోలిపేట కుటుంబీకులను పరామర్శిస్తున్న మంత్రి హరీష్‌రావు

## రామచంద్రారెడ్డి కుటుంబీకులకు మంత్రి పరామర్శ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్‌కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి మృతి చెందడంతో బుధవారం హైదారాబాద్‌లో బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పరామర్శించి ఓదార్చారు. స్వర్గీయ రామచంద్రారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి విరాళాలు

**హుస్నాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** మండలంలోని పందిల్ల గ్రామంలో గల శ్రీమహాలింగేశ్వరస్వామి ఆలయ పునర్‌నిర్మాణానికి హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య రూ. 15,116, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న రూ. 10116, న్యాయవాది చిత్తారి రవిందర్ రూ. 5116, టిపిసిసి మెంబర్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి రూ. 5116 బుధవారం సర్పంచ్ తోడేటి రమేష్‌కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందించిన వారికి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు బ్యాగ్స్, ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేత

**కోహెడ, జూన్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరికోలు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాసం శ్రీరాములు అధ్యక్షతన బుధవారం విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. ఇటీవల జిల్లాలో వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలకు మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పాఠశాలకు అందజేసిన రూ.25వేల నగదు పురస్కారం నుంచి ఎస్ఎంసి తీర్మానంచేసి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, వాటర్ బాటిల్స్‌ను సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పర్శరాములు, ఎంపిటిసి నిర్మల జయరాజ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రబ్బానీ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పోలగాని సంపత్, కో-అప్షన్ సభ్యులు నంది రాజిరెడ్డి, బత్తిని తిరుపతి, ఉపాధ్యాయులు దప్పు రాజు, మామిడ్ల సత్యనారాయణ, యామ రాజుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలి

**-ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు శేఖర్**


విద్యార్థులతో మాట్లాడుతున్న శేఖర్

**గజ్వేల్ టౌన్, జూన్ 28 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు 10 రోజుల నుండి విధులకు హాజరుకావడంలేదని, ఆమెపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్‌డివిజన్ అధ్యక్షుడు నాచారం శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పదిరోజులుగా ప్రధానోపాధ్యాయురాలు రావడంలేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 111 మంది చదువుతున్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండడం దారుణమని, ప్రభుత్వం వెంటనే సరిపడా ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతారహితంగా ఉండడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులు లేని పాఠశాలలుగా కనిపిస్తున్నాయని, వెంటనే ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## పాఠశాలకు ట్యాబ్ అందజేత

**జగదేవ్‌పూర్, జూన్ 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అనంత సాగర్ ప్రాథమిక పాఠశాలకు బుధవారం ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ను మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ ఎండి.రహీంలు ప్రధానోపాధ్యాయుడు రవికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం బిల్లుల నమోదు, విద్యార్థుల వివరాలను ట్యాబ్‌లో నమోదుచేసి పాఠశాల వివరాలను భద్రంగా ఉంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఎం జిహెచ్ఎస్ విజయ్‌కుమార్, సిఆర్‌పి రమణ, ఎంఐఎస్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**బెజ్జంకి, జూన్ 28,ప్రభాతవార్త :** మండలపరిధిలోని వడ్లూరు గ్రామానికి చెందిన చెన్నాడీ అరుణ, వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల పవన్ ఇటీవల మృతిచెందగా బుధవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధితకుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు రత్నాకర్‌రెడ్డి, దామోదర్,కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బాధిత విద్యార్థి తల్లిదండ్రుల విన్నపం**

**కొండపాక, జూన్ 28, ప్రభాతవార్త :** అకారణంగా తనపై దాడి చేసిన శ్రీకృప బిఫార్మసీ కళాశాల విద్యార్థులపై కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసినట్లు బాధిత విద్యార్థి సామీర్ హమ్మద్ తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాలు. కొండపాక మండలం వెలికట్ట గ్రామ శివారులోని శ్రీకృప బిఫార్మసీ కళాశాలలో నాలుగ సంవత్సరం చదువుతున్న చేర్యాలకు చెందిన విద్యార్థి ఎండి సామీర్ హమ్మద్ కళాశాల నుండి ఇంటికి వెళ్లడానికి బస్టాప్‌కు వచ్చాడు. అదే సమయంలో వెనవ వైపు నుండి అదే కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్తులు అదిత్యవర్ధన్ రెడ్డి, ఎండి ఇదత్ అలీతో పాటు, మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి వచ్చి బస్సు కోసం ఎదురు చూస్తున్న సామీరు పై దాడి చేసి తీవ్రంగా కొట్టినట్లు ఆయన వివరించారు. అదే కళాశాల విద్యార్థులు వారించిన ఉర్కోకుండా మరింత రెచ్చిపోయి దాడి చేసి కొట్టినట్లు తెలిపాడు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్‌కు చెప్పనప్పటికిని వారు పట్టించుకోవడం లేదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. దాడిలో గాయపడిన అతనిని గజ్వేల్ అసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపాడు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్‌ను బాధిత విద్యార్థి తల్లిదండ్రులు కలిసి దాడి చేసిన విద్యార్థులపై చర్యలు తీసుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని చెప్పగా వారు నిరాకరించారిని తెలిపారు. ఈ క్రమంలో బాధిత విద్యార్థి సామీరు దాడి చేసిన ఇద్దరు విద్యార్థులతో పాటు మరో ఇద్దరి కుకునూరుపల్లి పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్‌ను వివరణ కోరగా దాడి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. దాడి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే వరకు విద్యార్థులను క్లాస్‌లకు హాజరు కాకుండా నిలువరించినట్లు తెలిపారు. వారు వచ్చాక విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.


ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న సామీర్ హమ్మద్ కుటుంబ సభ్యులు

## కుక్కల దాడిలో రెండు దూడలు మృతి

**వెల్దుర్తి, జూన్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శేరిలా శివారులో కుక్కలు దాడి చేయడంతో రెండు దూడలు మృతి చెందాయి. ఒకేసారి కుక్కలు పదుల సంఖ్యలో స్వైర విహారం చేస్తూ పైకి రావడంతో రైతులు పశువుల వద్దకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కుక్కలు దాడిచేసి దూడలను చంపుతుండటంతో రైతులు నష్టాలు చూడాల్సి వుస్తుందన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రైతుల సమస్యను పరిష్కరించాలని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు.



పండరిపూర్ రుక్మిణి మాత సమేత విఠలేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

## మహారాష్ట్రలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దైవదర్శనాలు

**మునిపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని పండరిపూర్, తుల్జాపూర్ గ్రామాల్లోని ఆలయాల్లో అందోల్ శాసన సభ్యులు చింటి క్రాంతి కిరణ్ బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండరిపూర్‌లోని రుక్మిణి మాత సమేత విఠలేశ్వర, తుల్జాపూర్‌లోని స్వయంభూవు తుల్జాభవాని మాత ఆలయాలను ఎమ్మెల్యే దర్శించుకుని ఆలయాల్లో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ జాగృతి రాష్ట్ర నాయకులు భిక్షపతి, నాయకులు బీరయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## వాచ్‌మెన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**న్యాల్‌కల్, జూన్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ కోసం అర్హులైన మహిళా అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి రుబీనా పర్వీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో వాచ్‌మెన్ కోసం 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వయసు కల్గి ఉండాలని, 10వ తరగతి కనీస విద్యార్హత కల్గి ఉండాలని సూచించారు. జూన్ 30వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తులు చేసువాలన్నారు. అందిన ధరఖాస్తులను తహసీల్దార్ మునిరుద్దీన్, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, మండల విద్యాధికారి మారుతి రాథోడ్‌ల పర్యవేక్షణ ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## ఖమ్మంపల్లి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



విద్యార్థులకు యూనిఫార్మ్‌లు అందజేస్తున్న దృశ్యం

**మునిపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు బుధవారం ఏక రూప 2 జతల యూనిఫార్మ్ బట్టలను అందచేశారు. ఈ సందర్బంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పాఠశాలలో విద్యను ఆర్జించే విద్యార్థులందరిలో తారతమ్య బేదాలు కానరాకుండా ఉండేందుకే ఏక రూపా దస్తులను ప్రభుత్వం పంపిణి చేస్తోందన్నారు. విద్యార్థులందరూ క్రమ శిక్షణతో విద్యను అందుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే అర్హత పొందిన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియం ఉన్నందున ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఖురోద్దిన్, ఎస్ఎంసి సభ్యులు తుడుం రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు ఉన్నారు.

## వైస్ చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న చింత ప్రభాకర్

**సదాశివపేట, జూన్ 28, ప్రభాతవార్త:** సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి బుధవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీధర్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యేకు శ్రీధర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతి

**పాపన్నపేట, జూన్ 28, ప్రభాతవార్త:** ఇసుక లారీ ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నార్సింగి గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గుర్తు తెలియని వృద్ధుడు (62) సైకిల్‌పై పాపన్నపేట నుంచి నార్సింగి వైపు వెళుతున్న క్రమంలో వెనుకాల ఉంచి వచ్చిన ఇసుక లారీ సైకిలిస్టును ఢీకొంది. ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్‌కుమార్ వివరించారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**దళిత సంఘాల నాయకులు**

**నర్సాపూర్, జూన్ 28, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం గత రెండు సంవత్సరాలుగా నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామంలో ఇరువర్గాల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. కాగా గ్రామంలోని కోంత మంది యువకులు హుటాహుటిన గ్రామ మపంచాయతీ కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకువచ్చి అప్పట్లో చూయించిన గద్దెపై నిలబెట్టడంతో వివాదం జరిగింది. ఈ సమాచారాన్ని తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకొచ్చి మళ్ళీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెట్టడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్నదళిత సంఘాల నాయకులు సంజీవులు,కడారి నాగరాజు, పంబళ్ళ బిక్షపతి, శాంతయ్య, శ్రీకాంత్, నర్సింలు, గణేశ్ తదిత రులు గ్రామానికి చేరుకొని దళితులతో మాట్లాడారు. జులై 10లోపు మళ్ళీ విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని సిఐ హామీ ఇచ్చారు. ఎల్లయ్య, రాజయ్య, సురేశ్, రాములు, నర్సింలు, బాలరాజు, రాజు, ప్రభాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్స్ పంపిణీ

**చిన్నకోడూరు, జూన్ 28, ప్రభాతవార్త :** మండల వనరుల కేంద్రంలో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలకు విద్యాశాఖ అందించే ట్యాబ్స్‌ను అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం ఎంఇవో దేశిరెడ్డి అందజేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఎస్ కో-అర్డినేటర్, డాటా ఎంట్రీ అపరేటర్, సీఆర్‌పిలు పాల్గొన్నారు.

### టైమ్స్ స్క్వేర్‌బిల్ బోర్డ్‌లో బిస్మిల్‌కి మెహఫిల్

కెనడియల్ నగరంలో తన సూఫీ సంగీత పర్యటనలో తన హృదయ పూర్వక సంగీత బీట్లతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. బిస్మిల్‌కీ మెహ్ఫిల్ న్యూయార్క్ నగరంలోని ఐకానిక్ టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌పై కనిపించడం ఒకకల సాకారమైన క్షణం. ఈ యుఎస్ నగరాలు, 1 కెనడియ్ నగరంలో 10 నగరాల పర్యటనలో కళాకారుడి సూఫీ సంగీత పర్యట న విజయవంతంగా పూర్తయినట్లు బిల్‌బోర్డ్ చూపిస్తుంది. చిన్న వయస్సులోనే ప్రపంచవ్యాప్తంగా సూఫీ ఫ్యూజన్ సంగీతాన్ని ప్రోత్సహించే బాధ్యతను స్వకరించిన మొదటి భారతీయ కళాకారుడు.

# అలసత్వాన్ని వీడండి.. అభివృద్ధికి సహకరించండి

**సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఎంపిపి సూచన**

**జహీరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** అధికారులు అలసత్వాన్ని వీడి అభివృద్ధికి తమ వంతు సహకరించాలని ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ పలు శాఖల అధికారులు గ్రామాల అభివృద్ధికి సహకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు. అధికారులు మండల ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి చొరవ తీసుకోవాలని సూచించారు. మండల సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు.

**ఆర్అండ్‌బి శాఖపై ఎంపిపి ఆగ్రహం**

ఆర్అండ్‌బి రోడ్లు ధ్వంసమైనా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ఫైర్ అయ్యారు. జహీరాబాద్ నుంచి శేఖాపూర్, మల్చల్మ గ్రామాల వైపు, కర్ణాటకలోని బీదర్ వైపు నుంచి కొత్తూర్(బి) దిక్కు గల రోడ్లు ప్రయాణానికి అనుకూలంగా లేవని, అయినా అధికారులు తమకేం పట్టనట్లుగా ఆర్అండ్‌బి డీఈ నర్సింలు వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేయగా జహీరాబాద్ నుంచి మల్చెల్మ రోడ్డు పనులకు టెండర్‌లు పూర్తి అయిందని, మిగతా రోడ్లను తాత్కాలికంగా మరమ్మత్తులు చేస్తామని డీఈ నర్సింలు హామి చేశారు. తమ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతోందని షేఖాపూర్, అల్గోల్ గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తేగా సమస్య ను పరిష్కరిస్తామని ఏఈ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మల్చల్మ పెద్ద చెరువ వద్ద చెరువుల పండగను లక్ష రూపాయలు ఖర్చుచేసి నిర్వహించినా తమకు డబ్బులు విడుదల చేయలేదని గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి సభలో పేర్కొనగా ఉన్నతాదికారుల సూచన మేరకు లక్ష రూపాయలు ఇస్తామని పేర్కొన్నట్లు, డబ్బులు విడుదల అయితే పంచాయితీలకు పంపిణి చేస్తామని ఏఈ జానకిరామ్ సూచించారు. సబ్సిడీపై సోయా విత్తనాలు అందచేయాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు వ్యవసాయ అధికారి దృష్టికి తేగా ప్రభుత్వం నుంచి ఆదేశాల వస్తే విత్తనాలను సబ్సిడీపై అందచేస్తామని ఏఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వి రములు, ఎంపిడిఓ పి సుమతి, ఎంపిఓ మహేష్, డిప్యూటీ తహసీల్దార్ వంశీధర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న గిరిధర్‌రెడ్డి



తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## తెలంగాణ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులుగా వెంకట్

**సదాశివపేట, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజా శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా దొడ్ల వెంకట్‌ను పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన దొడ్ల వెంకట్‌ను నాయకుల పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకట్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగా మార్చారని, ఏ ఒక్క వర్గానికి న్యాయం చేసిన దాఖలాలు లేవని విచారం వ్యక్తం చేశారు. ప్రజా ధనాన్ని ప్రభుత్వం వృధా చేస్తూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడంతో ప్రభుత్వం విఫలమయిందని మండిపడ్డారు. ప్రజలు తమ ఓటును మద్యానికి, డబ్బులకు అమ్ముకోకుండా ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, రాష్ట్ర నాయకులు కె వెంకట్‌రెడ్డి, కట్కం వీరేష్ గుప్త, బ్రహ్మచారి, ఫయాజ్ వీరేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టైబెల్ట్ బ్యాడ్జీలు అందించిన రవి

**ఝరాసంగం, జూన్ 28, ప్రభాతవార్త:** మండలంలోని జీర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన తాటిపల్లి రవి టై, బెల్ట్ బ్యాడ్జీలు అందచేశారు. విద్యార్థులందరూ క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని రవి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు విద్యా సమాగ్రిని అందించిన తాటిపల్లి రవిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బాగయ్య, మమత, జగదీశ్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఎల్ఓసి అందజేసిన షేక్ ఫరీద్

**జహీరాబాద్(కోహీర్), జూన్ 28, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతూ ఆసుపత్రిలో చికిత్సలు అందుకుంటున్న నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణానికి చెందిన మొహమ్మద్ షోయెల్‌కు బుధవారం రైల్వే బోర్డు సభ్యులు షేఖ్ ఫరీద్ 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని అందచేశారు. ఈ సందర్బంగా షేఖ్ ఫరీద్ మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ సహకారంతో బాధితులు మహమ్మద్ షోయబ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో 2లక్షల 50వేల రూపాయలు మంజూరు చేయించుకుని బాధితుడికి అందచేసినట్లు పేర్కొన్నారు. చికిత్స అందుకుంటున్న బాధితుడు, బాధితుడి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన యాదవ సంఘం సభ్యులు



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

**పటాన్‌చెరువు, జూన్ 28, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా భూమిపూజ చేయించిన స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని పటాన్‌చెరువు పట్టణ యాదవ సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కలుసుకొని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ పటాన్‌చెరువు నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయినా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కొరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదన్నారు. నియోజకవర్గ ప్రజలకు, కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.పీఏసీఎస్ డైరెక్టర్ పెద్దగొల్ల మల్లేష్ యాదవ్, యాదవ సంఘం సభ్యులు శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్, విష్ణు యాదవ్, దండు మల్లేష్ యాదవ్, కె.మల్లేష్ యాదవ్, దేవయ్య యాదవ్, యా దగిరి యాదవ్, విష్ణు యాదవ్, నరసింహ యాదవ్, సురేష్ యాదవ్, కొత్తగొల్ల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా కాట శ్రీనివాస్‌గౌడ్

**పటాన్‌చెరువు, జూన్ 28, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు పట్టణంలోని బండ్లగూడ గ్రామానికి చెందిన వడ్డె గోపాల్‌కు ఆక్సిడెంట్ జరిగిన విషయం బండ్లగూడ మాజీ సర్పంచ్ తెలియజేయడంతో వెంటనే స్పందించిన పటాన్‌చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాట శ్రీనివాస్‌గౌడ్ బాధితులను పరామర్శించి వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మార్క్‌కాలనీలోని మాధవి అబ్బాయి కాలేజీ ఫీజు కట్టడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను బండ్లగూడ గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపిటిసి నాగమణి, గోపాల్, ఖాదర్, భూపాల్, ఆనంద్, మోహన్, వినోద్‌రెడ్డి, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ సర్వసభ్య సాధారణ సమావేశం

**నర్సాపూర్, జూన్ 28, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిఫల్ సాదారణ సర్వసభ్య సమావేశాన్ని బుదవారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనుల, ఇతర అంశాల పై కౌన్సిల్‌లోతీర్మాణం చేయడం జరిగింది.వివిద వార్డుల్లో చెడిపోయిన మోటార్లను మరమ్మత్తులు చేయుటకు 50 వేలు, ఆమోదం తెలుపడం జరిగింది. సులభ్ కాంప్లెక్స్ యందు ప్రహారీ గోడ నిర్మాణం,వాచ్‌మెన్ రూమ్ నిర్మాణం కొరకు అంచనా వ్యయం 1 లక్షానిధులు న్సిపల్ సాదారణ నిధుల నుండి చెల్లించుటకు తీర్మాణ చేయడం జరిగింది, కలెక్టర్ ఆదేశాల మేరకు 10 గుంటల ప్రభుత్వ భూమిని భంజారా భవన్, కమ్యూనిటి భవనం శ్రీ సంత్ సేవాలాల్ మందిరం నిర్మాణం నిమిత్తం కౌన్సిల్‌లో ఆమోదించడం జరిగింది. వీటితో పాటు వివిద అంశాల పై తీర్మాణం చేయడం జరిగింది. అదేవిదంగా బస్టాండ్ కుంట పనులు, విఘ్నేశ్వరకాలనీ లో వర్షం వచ్చినప్పుడు కాలనీ మొత్తం నీటితో నిండగా ప్రస్తుతం కాలువ నిర్మాణ పనులు నత్త నడకగా నడుస్తున్నందున అట్టి పనులు త్వరితగితిన చేయాలని తీర్మానించడం జరిగింది.మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, వైస్ చైర్మన్ నహిమొద్దీన్, పిఆర్ డిఈ రాదికా లక్ష్మి, ఏఈ స్వామిదాస్, విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మన్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు



కుల సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## ఆత్మగౌరవ భవనాలు అభివృద్ధికి వేదికలు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, జూన్ 28, ప్రభాతవార్త:** కుల సంఘాల ఆత్మ గౌరవాన్ని పెంచేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో 75లక్షల రూపాయలతో నిర్మించిన ముదిరాజ్, కుమ్మరి కుల సంఘాల భవనాలను ప్రజాప్రతినిధులు, ఆయ కుల సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను కుల సంఘాలు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా స్వాగతం పలికారు. ఈ సందంర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కులవృత్తులు కనుమరుగు అవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆయా పథకాల ద్వార కుల వృత్తుల అభివృద్ధికి చేయుత అందిస్తు న్నారన్నారు. దళిత బంధు దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. బిసి కులవృత్తుల వారికి సహాయం అందచేస్తోందని గుర్తు చేశారు. నాగులపల్లిలో నెలకొ న్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామి చేశారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సి పల్ కమీషనర్ శ్రీనివాస్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ తొంట అంజయ్య, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయండి

**-కార్పోరేటర్ సింధురెడ్డి అధికారులకు ఆదేశం**



అధికారులతో సమావేశం అయిన కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 28, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలో సిటిజన్ చార్టర్‌కు అనుకూలంగా సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని వారుడ అధికారులకు కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి సూచించారు. బుధవారం భారతీ నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో కార్పోరేటర్ ప్రత్యేంగా సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ అయా శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రోజువారిగా వచ్చిన సమస్యలను రికార్డులు పరిశీలించి పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్, వారుడ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తములకు మండల సభలో సన్మానం



మండల సభలో ఎంపిడిఓ, సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** ఉత్తమ గ్రామ సర్పంచ్‌లుగా, ఉత్తమ అధికారులుగా ఎంపికైన ప్రజాప్రతినిధులను, అధికారులను బుధవారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపికైన మండలంలోని కొత్తూర్(బి) గ్రామ సర్పంచ్ జగన్మోహన్‌రెడ్డి, శేఖాపూర్ సర్పంచ్, ఎంపిటిసి నరసింహులు, పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మిలతో పాటు ఉత్తమ పంచాయితీలుగా ఎంపికయ్యేలా అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించిన ఎంపిడిఓ పి సుమతిని ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వి రాములు, ఎంపిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్

**నర్సాపూర్, జూన్ 28.ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రకమాన్ని నిర్వహించారు. యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ,నెహ్రూ యువ కేంద్రం అధ్వర్యంలో నర్సాపూర్ బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో యువ ఉత్సవ్ 2023 కార్యక్రమాన్ని యువత విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్ మాట్లాడుతూభారతదేశం 2047 అనే థీమ్ తో సృజనాత్మక రచనా, కవిత్వం, చిత్రలేఖనం, మోబైల్ ఫొటో గ్రఫీ,ఉపన్యాసం, సాంస్కృతిక, జానపద కళలు వంటి అంశాల పై యువ ఉత్సవ్ కాంపిటేషన్స్ నిర్వహించి బహుమతులు , ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు యువతలోని నైపుణ్యాన్ని , సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఉపయోగ పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో 33 బెటాలియన్ సుబేదార్ మేజర్ సురేంద్రగురంగ్ శివశంకర్, డిడబ్ల్యుఓ బ్రహ్మాజీ, జిల్లా యువజన క్రీడల శాఖఅధికారి నాగరాజు, ఉమ్మడి మెదక్ జిల్లా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి కిరణ్‌కుమార్, సంపత్‌రెడ్డి, పోస్టల్ శాఖజిల్లా ప్లానింగ్ అధికారి జ్యోతి,ఎంఈఓ బుచ్యా నాయక్, సిడిపిఓ హేమబార్గవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రమోద్, రాజు, యువజన సంఘం సభ్యులు అధికం రాజుగౌడ్, బాయికాడి లక్ష్మణ్,విజయ్‌సాయి. అజయ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

## భారీ వాహనాలు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు

**పటాన్‌చెరువు, జూన్ 28, ప్రభాతవార్త:**

జిన్నారం మండలంలోని బొల్లారంలో భారీ వాహనాలు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలాగే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వెంటనే తగు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బొల్లారం బిజెపి పార్టీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం పట్టణంలో భారీ వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాలలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేంద్రప్రసాద్‌ను కలిసి బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయికిరణ్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు తూపల్లి రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్, సరస్వతి, మేఘనారెడ్డి, స్రవంతిరెడ్డి, అరుణ్‌కుమార్, శారద, ఉదయ్‌కిరణ్, మోహిత్, మోహన్, శివ, విష్ణు, రోహిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుభవపూర్వక అభ్యాసం అవశ్యం

**- కాప్రికాట్ టెక్నాలజీస్ ప్రొడక్ట్ మేనేజ్ ప్రేమ్‌కుమార్**

**పటాన్‌చెరువు, జూన్ 28, ప్రభాతవార్త:** ఒక పనిని చేయడం ద్వారా నేర్చుకునే ప్రక్రియనే ప్రయోగాత్మక అభ్యాసం అంటారని, అనుభవపూర్వక అభ్యాసం సాంకేతిక విద్యా సంస్థలలో అవశ్యమని కాప్రికాట్ టెక్నాలజీస్ మేనేజ్ ప్రేమ్‌కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'మెషిన్ లెర్నింగ్-ఇట్స్ ఆప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం ముగింపు ఉత్సవం బుధవారం నిర్వహించారు. అందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అనుభవపూర్వక అభ్యాసం నైపుణ్యాలు, ఆసక్తులు, అభిరుచులు, విలువలు, విభిన్న సంస్థలతో వ్యవహరించే నేర్పుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందన్నారు. ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలు, అభిప్రాయాలను పంచుకున్నారు. ఈఈసీఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీవీ రామకృష్ణ వందన సమర్పణతో ఈ మూడు రోజుల కార్యక్రమం ముగిసింది.

## భార్యతో గొడవ పడి భర్త ఆత్మహత్య

**జహీరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** కడదాక కలిసి ఉంటానని వివాహం అడిన కట్టుకున్న భార్యతో గొడవ పడి భర్త వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దిగ్వాల్ గ్రామంలో మంగళవారం రాత్రికి చోటుచేసుకుంది. కోహీర్ ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం... దిగ్వాల్ గ్రామానికి చెందిన కుమ్మరి గోవింద్ తన భార్యతో గొడవ పడి మధ్యం మత్తులో గ్రామానికి చెందిన సురేందర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. సురేష్ వ్యవసాయ బావిలో దూకినట్లు మృతి చెందినట్లు గ్రామస్థుల ద్వార తెలుసుకుని సంఘటన స్థలానికి జహీరాబాద్ అగ్నిమాపక అధికారి ప్రశాంత్, సిబ్బందితో చేరుకుని వ్యవసాయ బావిలో నుంచి శవాన్ని రిస్క్ బృంధం సభ్యులతో వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఏసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ సురేష్ వివరించారు.

## సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన ప్రజలు



విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

**అల్లాదుర్గం, జూన్ 28, ప్రభాతవార్త:**

అల్లాదుర్గం మండలంలోని చిల్వర్, మాందాపూర్, ముప్పారం గ్రామాలకు ఒకే ఫీడర్ ఛానల్ ద్వారా విద్యుత్ కరెంట్ సప్లయి జరుగుతుందని, చిన్నపాటి గాలి దుమారంకు విద్యుత్ నిలిపివేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు బుధవారం అల్లాదుర్గం 333కెవి సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గ్రామాల వారిగా విద్యుత్ లైన్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న మా సమస్యలను పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా మూడు గ్రామాలకు కరెంట్ కోతలు విధించడంతో ఆగ్రహించిన గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. అనంతరం సుమారు ఏడు గంటల పాటు విద్యుత్ నిలిపివేసి సబ్‌స్టేషన్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. దీంతో విద్యుత్ అధికారులు మాట్లాడుతూ 15 రోజులలో సమస్యను పూర్తిగా పరిష్కారిస్తామని అధికారులు రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో ఆయా గ్రామాల ప్రజలు శాంతించారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**-అధికారులతో సోషల్ వెల్ఫేర్ చైర్మన్ స్వప్న**

**న్యాల్‌కల్, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మండల జడ్పీటిసి సభ్యులు, స్టాండింగ్ కమిట సోషల్ వెల్ఫేర్ చైర్మన్ బోడ స్వప్న భాస్కర్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటి సమావేశంలో స్వప్న భాస్కర్ మాట్లాడుతూ సాంఘీక సంక్షేమానికి సంబంధించిన ఎస్‌సి, బిసి, మైనార్టీ , వికలాంగులకు క్షేమానికి అమలు చేస్తున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు.జడ్పీ సిఈఓ ఎల్లయ్య, వట్‌పల్లి జడ్పీటిసి సభ్యురాలు అపర్ణ శ్రీకాంత్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ పాల్గొన్నారు.